1104 యూనియన్ జూబ్లీ ఉత్సవాలు



రిటైర్డ్ ఉద్యోగి పూర్ణచందర్‌రావును సన్మానిస్తున్న నాయకులు

మంచిర్యాలటౌన్, ఫిబ్రవరి 12 : తెలంగాణ విద్యుత్ శాఖ ఎంప్లాయీస్ 1104 యూనియన్ 75 ఏళ్ల పూర్తిచేసుకున్న సందర్భంగా నాయకులు ప్లాటినం జూబ్లీ ఉత్సవాలను బుధవారం మంచిర్యాలలో ఘనంగా జరుపుకున్నారు. మంచిర్యాల సర్కిల్‌లోని అన్ని సెక్షన్లు, సబ్‌స్టేషన్లలో యూనియన్ జెండాలను ఎగురవేశారు. యూనియన్ కార్యాలయం ఎదుట 1104 యూనియన్ జిల్లా అధ్యక్షుడు బొమ్మ సత్తిరెడ్డి, సర్కిల్ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి డీ కొండయ్య జెండాను ఎగురవేశారు. జిల్లా అధ్యక్షుడు సత్తిరెడ్డి మాట్లాడుతూ.. రాజకీయ పార్టీకి సంబంధం లేకుండా 75 ఏళ్లుగా కార్మికుల పక్షాన పోరాడుతూ, కార్మికుల సమస్యలను పరిష్కరిస్తూ, యాజమాన్యాలను ఒప్పించి అతిపెద్ద యూనియన్‌గా 1104 ఆవిర్భవించిందన్నారు. అనంతరం విద్యుత్‌శాఖలో పనిచేసిన రిటైర్డ్ ఉద్యోగులను యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వారిలో వంగపల్లి పూర్ణచందర్‌రావు, రాజమల్లయ్య, కట్కూరి అశోక్‌రెడ్డి, కే గోవర్ధన్, తారాసింగ్, ప్రతాప్‌రెడ్డి, శంకర్‌రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి రాజన్న, బెల్లంపల్లి డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు, కంపెనీ నాయకులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి, ఫిబ్రవరి12 : విద్యుత్ శాఖ ఎంప్లాయీస్ 1104 యూనియన్ 75వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో బుధవారం జెండా విష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కంపెనీ సహాయ కార్యదర్శి నెల్కి మల్లేష్, యూనియన్ నాయకులు, సెక్షన్ సిబ్బంది ఉన్నారు.

లక్షెట్టిపేట, ఫిబ్రవరి 12 : పట్టణంలోని విద్యుత్ శాఖ ఏఈ కార్యాలయం వద్ద యూనియన్ సభ్యులతో కలిసి కంపెనీ రిటైర్డ్ ఫార్మెన్ మెట్టు రాజేశ్వర్‌రావు జెండా ఆవిష్కరించారు. నాయకులు నర్సింగరావు, శంకరయ్య, చంద్రమౌలి, రాజమౌలి, సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గూడెంలో మాఘ పౌర్ణమి జాతర

స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

దండేపల్లి, ఫిబ్రవరి 12 : దండేపల్లి మండలం గూడెం సత్యనారాయణ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మాఘ పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం జాతర ఘనంగా జరిగింది. మంచిర్యాల జిల్లా నుంచే కాకుండా జగిత్యాల, కరీంనగర్ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి, స్వామివారిని దర్శించుకున్నారు. వేకువజామునే గోదావరిలో పుణ్య స్నానాలు చేసి, స్వామివారి దర్శనానికై బారులు తీరారు. గుట్టపై 242 జంటలు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు ఆచరించాయి. ఆలయంలో వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఈవో సంకటాల శ్రీనివాస్, ప్రధానార్చకులు గోవర్ధన రఘుస్వామి, అర్చకులు సంపత్‌స్వామి, వేద పండితులు నారాయణశర్మ, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

కాసిపేట, ఫిబ్రవరి 12 : కాసిపేట ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఉదయం 11:30 గంటలకు రెండో విడుత సాధారణ ఎన్నికలు-2025 సంబంధించి ఎంపీటీసీ, జడ్పీటీసీల వారీగా డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితాపై గురువారం రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో సత్యనారాయణ సింగ్ తెలిపారు. మండలంలోని పార్టీల అధ్యక్షులు హాజరు కావాలని కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

GOLD FINANCE

★మీ బంగారం మణప్పరం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్.
NT-337308

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

సింగరేణికి ఉత్పత్తి, రక్షణ రెండు కళ్లు

- సింగరేణి సీఎండీ బలరాం
- శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాల్లో పర్యటన
- కార్మికుల సమస్యలు తెలుసుకున్న అధికారి

కాసిపేట : ఉద్యోగులతో మాట్లాడుతున్న సీఎండీ ఎన్ బలరాం

కాసిపేట, ఫిబ్రవరి 12 : సింగరేణి సంస్థలో ఉత్పత్తి, రక్షణ రెండు కళ్లని సింగరేణి సీఎండీ ఎన్ బలరాం స్పష్టం చేశారు. మందమర్రి ఏరియాలోని కాసిపేట-1, 2 ఇంక్లైన్ గనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎండీకి ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గనులపై సమావేశాలు నిర్వహించారు. ముందుగా ఉద్యోగులతో మాట్లాడి, అంశాలపై చర్చించారు. టీం వర్క్‌గా పని చేస్తేనే ఉద్యోగానికి న్యాయం చేయగలమన్నారు. త్వరలో మరిన్ని కొత్త ప్రాజెక్ట్‌లు వస్తున్నాయని పేర్కొన్నారు. రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యంగా పని చేయాలని సూచించారు. డైరెక్టర్ (ఆపరేషన్) ఎల్వీ సూర్యనారాయణ, డైరెక్టర్ (పీపీ) కే వెంకటేశ్వర్లు, ఏరియా జీఎం దేవేందర్, ఏజెంట్ రాందాస్, ఏఎస్‌వో రవీందర్, కాసిపేట 1,2 గనుల మేనేజర్లు భూ శంకరయ్య, గొడిశెల లక్ష్మీనారాయణ, ఎస్‌వో నిఖిల్, వెల్ఫేర్ సెక్షన్ క్లర్క్ బన్న లక్ష్మణ్‌దాస్, నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కేకే-5 గని సందర్శన..

మందమర్రి, ఫిబ్రవరి 12 : మందమర్రి ఏరియాలోని కేకే-5గనిని సీఎండీ బలరాం సందర్శించారు. గని పరిసరాలను పరిశీలించిన అనంతరం అధికారులు, నాయకులతో కలసి మొక్కలు నాటారు. కార్మికుల సమస్యలు తెలుసుకునేందుకే తాను పర్యటిస్తున్నట్లు తెలిపారు. అందరి కృషితో సంస్థ అభివృద్ధి చెందితేనే భవిష్యత్ తరాలకు ఉపాధి కల్పించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం గడువు 45 రోజుల్లో ముగుస్తుందని, సమష్టి కృషితో రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. సంక్షేమంలో భాగంగా వెయ్యి కొత్త క్వాటర్ల నిర్మాణంతో పాటు, రామగుండంలోని దవాఖానను సూపర్ స్పెషాలిటీగా విస్తరించనున్నట్లు వెల్లడించారు. అలాగే సెంటినరీ కాలనీలోని పాఠశాలలో సీబీఎస్‌ఈ సిలబస్‌ను ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. కేకే 5గని భవిష్యత్ నాలుగేళ్లు ఉందని, ఇప్పటి వరకు గనిలో లక్షలాది మంది ఉద్యోగం చేశారని తెలిపారు. సమావేశంలో ఏరియాలోని ఉద్యోగులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారాని కృషి చేయాలని ఆయన అధికారులకు సూచించారు.సమావేశంలో డైరెక్టర్లు, ఏరియా జీఎం, గని మేనేజర్ ప్రవీణ్ పాటింగ్, ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ నాయకులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ ఏరియాలో..

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 12 : శ్రీరాంపూర్ ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్లు, ఓసీపీల్లో నూతనంగా నియామకమైన డైరెక్టర్ (ఆపరేషన్) ఎల్వీ సూర్యనారాయణ, డైరెక్టర్ (పీపీ) కే వెంకటేశ్వర్లుతో కలిసి సీఎండీ ఎన్ బలరాం సందర్శించారు. ఒకే రోజు గనులు, ఓసీపీ, సీహెచ్‌పీలను సందర్శించడంతోపాటు, కార్మికులతో మాట్లాడి క్షేత్రస్థాయిలో వారి సమస్యలు తెలుసుకున్నారు. డైరెక్టర్లరతో ఇన్‌చార్జి జీఎం టీ శ్రీనివాస్, ఏజెంట్లు శ్రీధర్, రాజేందర్, ఎస్‌వోటూ జీఎం సత్యనారాయణ ఉండి గనులు, ఓసీపీల గురించి కార్మికుల ద్వారా వివరాలు తెలుసుకున్నారు. ముందుగా ఆర్కే 7 గనిపై సీఎండీ, డైరెక్టర్లు కార్మికులతో సమావేశమై, సంస్థ స్థితిగతులు తెలిపారు. ఉత్పాదకత పెంపు, కార్మికుల నుంచి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. మహిళా ఉద్యోగులు, అధికారుల సమస్యలు తెలుసుకున్నారు. క్యాంటీన్ ఆర్కే-7 ఏజెంట్ కార్యాలయం వద్ద ఎస్‌డీఎల్ ఆపరేటర్లు, ఎలక్ట్రిషన్, ఫిట్టర్స్, కోల్‌కట్టర్స్, ఓవర్‌మన్స్, సర్దార్లతో ముఖాముఖిగా మాట్లాడి, వారి నుంచి సమస్యలతో పాటు, ఉత్పత్తి, ఉత్పాదత పెంపు, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకునేందుకు సూచనలు అండిగి తెలుసుకున్నారు. అలాగే ఆర్కే న్యూటెక్, ఆర్కే 5, 6, సీహెచ్‌పీ, ఓసీపీపై కార్మికులు, అధికారులను కలిశారు. కార్మికులు తన దృష్టికి తీసుకచ్చిన సమస్యలను అన్ని అన్ని విభాగాల అధికారులతో చర్చించి, పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మేనేజర్లు తిరుపతి, స్వామిరాజు, డీవైజీఎం అరవిందరావు, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కే వీర భద్రయ్య, ముస్కె సమ్మయ్య, పిట్ కార్యదర్శులు సారయ్య, ఆకుల లక్ష్మణ్, సంఘం సదానందం, నర్సింగారావు, లచ్చన్న, సంక్షే మాధికారులు సంతన్, పాల్‌సృజన్, పీఎం కాంతారావు, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కే సురేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్, చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పోగాకు రమేశ్, పిట్ కార్యదర్శి రాజునాయక్, నాయకుల తొంగల రమేశ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు, ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కలవేణ శ్యాంకుమార్, మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జి తిరుపతిరాజు పలు సమస్యలపై సీఎండీ, డైరెక్టర్లకు విన్నవించారు.

సీఎండీకి అధికారుల సంఘం వినతి..

సీసీసీ నసూర్, ఫిబ్రవరి 12 : సింగరేణి అధికారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఎండీకి కోల్‌మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి పీ నర్సింహులు, శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, కార్యదర్శి కిరణ్‌కుమార్ వినతి పత్రం అందించారు. అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించారు.

శాంతిఖని గని..

బెల్లంపల్లి, ఫిబ్రవరి 12 : బెల్లంపల్లి ఏరియా శాంతిఖని గనిని డైరెక్టర్లు సూర్యనారాయణ, వెంకటేశ్వర్లుతో కలిసి సీఎండీ బలరాం సందర్శించారు. ఉద్యోగులు, కార్మికులం దరూ తప్పనిసరిగా ఎనిమిది గంటల విధులు నిర్వర్తించాలని సూచించారు. భారీ యంత్రాల వినియోగ సమయం పెంచాలని తెలిపారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా కృషిచేస్తూ సంస్థ మనుగడకు తోడ్పాటునందించాలన్నారు. గని అధికారులు, గర్తింపు సంఘం, టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఉత్పత్తి, రవాణా రెండూ ముఖ్యమే

రెబ్బెన, ఫిబ్రవరి 12: సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి ఎంత ముఖ్యమో ఉత్పత్తి అయిన బొగ్గును సకాలంలో రవాణా చేయడం కూడా అంతే ముఖ్యమని సీఎండీ బలరాంనాయక్ అన్నారు. బెల్లంపల్లి ఏరియాలో బుధవారం రాత్రి ఆయన పర్యటించి గోలేటి సీహెచ్‌పీ, ఖైరిగూడ ఓసీపీలను సందర్శించారు. ముందుగా గోలేటి సీహెచ్‌పీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. బొగ్గు రవాణా విషయంలో గోలేటి సీహెచ్‌పీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సకాలంలో బొగ్గును వినియోగదారులకు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. బొగ్గు రవాణాలో సీహెచ్‌పీలు కీలకంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. గోలేటి సీహెచ్‌పీలో పురుషులకు సమానంగా మహిళ ఉద్యోగులు అన్ని కెటగిరీల్లో విధులు నిర్వహించటం అభినందనీయమన్నారు. బెల్లంపల్లి ఏరియాకు సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సమష్టి కృషితో అధిగమించాలని సూచించారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలని దానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు వెంకటేశ్వర్లు (పీఅండ్‌పీ), ఎల్.వి.సూర్యనారాయణ (ఆపరేషన్స్), ఏరియా జీఎం శ్రీనివాస్, ఏఐటీయూసీ గోలేటి బ్రాంచి కార్యదర్శి తిరుపతి, ఎస్‌వోటూ జీఎం రాజమల్లు, పీవో నరేందర్, పీఈ వీరన్న, తదితరులు ఉన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

- మంచిర్యాల డీఎంహెచ్‌వో హరీశ్ రాజ్
- జిల్లా ప్రభుత్వ దవాఖాన సందర్శన

మంచిర్యాల అర్బన్ : అంబులెన్స్‌ను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో హరీశ్ రాజ్

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 12 : మంచిర్యాల జిల్లా ప్రభుత్వ జనరల్ దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని, అసంక్రమణ వ్యాధుల పరీక్షలు నిర్వహించి మందులు అందజేయాలని డీఎంహెచ్‌వో హరీశ్ రాజ్ సిబ్బందికి సూచించారు. బుధవారం దవాఖానను సందర్శించారు. రేడియాలజీకి సంబంధించిన స్కానింగ్ సేవలపై అధికారులకు తగు సూచనలు చేశారు. దవాఖాన రికార్డులను పరిశీలించారు. జిల్లాకు నూతనంగా వచ్చిన 108 అంబులెన్స్‌ను పరిశీలించి, వివరాలు తెలుసుకున్నారు. ఈ వాహనం ద్వారా బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. దవాఖానకు డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఫార్మాసిస్టులు, రోగులకు అందిస్తున్న వైద్యసేవల గురించి ఆరా తీశారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండడం, వివరాలను రోజువారిగా అన్‌లైన్ చేయడం, అవగాహన కార్యక్రమాల కోసం ఐఈసీని అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ హరీశ్ చంద్రా రెడ్డి, ఆర్ఎంవో శ్రీమన్నారాయణ, డెమో వెంకటేశ్వర్లు, 108 ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సాహ్రూట్, సిబ్బంది పాల్గొన్నారు.

మందమర్రిలో వైద్య సిబ్బందిపై ఆగ్రహం..

మందమర్రి, ఫిబ్రవరి 12 : మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలించి వైద్య సిబ్బందిపై డీఎంహెచ్‌వో హరీశ్ రాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పీహెచ్‌సీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మూడు రోజుల్లో ఆపరేషన్ థియేటర్‌ను అందుబాటులోకి తీసుకురావాలని, స్టాఫ్ నర్సులు అందుబాటులో ఉన్నందున వీలైనంత వరకు దవాఖానలోనే ప్రసవాలు చేయాలని సూచించారు. దవాఖానలో అందిస్తున్న ఆరోగ్య సేవల గూరించి అడిగి తెలుసుకున్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాలను తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించి, అందుబాటులో ఉండాలని ఆదేశించారు. నిత్యం అందిస్తున్న సేవల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో జరిగే జాతరలకు అన్ని ఏర్పాట్లు చేయాలని, సిబ్బందిని, మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. డాక్టర్ రమేశ్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, వెంకటసాయి, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా గురు రవిదాస్ మహారాజ్ జయంతి

వాంకిడి, ఫిబ్రవరి 12 : వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో సంత్ గురు రవిదాస్ మహారాజ్ 648వ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. గురు రవిదాస్ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలు వేసి, నివాళులర్పించారు. అనంతరం భారతీయ బౌద్ధ మహా సభ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు అశోక్ మాహుల్కర్ మాట్లాడారు. భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా ఆర్గనైజర్ విజయ్ ఉప్రే, మతా సైనిక దళ్ జిల్లా ఇన్‌చార్జి దుర్గం సందీప్, బౌద్ధ మహాసభ మండలాధ్యక్షుడు జయరాం ఉప్రే, బౌద్ధ ఉపాసకులు పాండుజి జాడే, అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షుడు దుర్గం హంసరాజ్, బౌద్ధ సమాజ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్, సిద్ధార్థ యువజన సంఘం అధ్యక్షుడు మహేశ్, సమతా భారతి ఐక్యవేదిక నాయకులు డోంగ్రి రవీందర్, అంబేద్కర్ యువన సంఘం నాయకులు దుర్గం పెంటు, రోషన్, అరుణ్, ప్రతాప్, రమేశ్, మనోజ్, దుర్గం శ్రీనివాస్, బలవంత్, దుర్గం చింటూ, శ్రీధర్, శ్రీకాంత్, కిరణ్, దుర్గం ప్రశాంత్, దిలాజి, ప్రదీప్, బాబురావు, శ్యామ్ రావ్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు అవసరం

కాసిపేట, ఫిబ్రవరి 12 : ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు తప్పకుండా అవసరమని దేవాపూర్ ఎస్‌ఐ ఆంజనేయులు పేర్కొన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా కాసిపేట మండలం దేవాపూర్‌లోని గొల్ల వాడలో బుధవారం నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. చాలా కేసుల్లో నేరస్తులను గుర్తించడానికి చాలా ఉపయోగపడ్డాయన్నారు.

కన్నెపల్లి, ఫిబ్రవరి 12 : నేరాల నియంత్రణకే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు భీమిని ఎస్‌ఐ విజయ్‌కుమార్ తెలిపారు. భీమిని పాఠశాల పక్కన, పెద్దంపేట, కేస్లాపూర్, రాజారం గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు సురేశ్, వినోద్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

కోళ్ల ఫారాల్లో తనిఖీ

జన్నారం, ఫిబ్రవరి 12 : రాష్ట్రంలో ఇటీవల కోళ్లకు బర్డ్‌ఫ్లూ సోకుతున్నందున మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న కోళ్ల ఫారాల్లో పశువుల వైద్యుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో బుధవారం తనిఖీలు చేపట్టారు. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం మండలంలో బర్డ్‌ఫ్లూ లేదని వైద్యుడు శ్రీకాంత్ తెలిపారు.

నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్‌నకు ఎంపిక

వేమనపల్లి, ఫిబ్రవరి 12 : నేషనల్ మీన్స్‌మెరిట్ స్కాలర్‌షిప్‌నకు నీల్వాయి జడ్పీ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని నేహాస్విత ఎంపికైందని హెచ్‌ఎం గిరిధర్‌రెడ్డి బుధవారం తెలిపారు. నేహాస్వితకు 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు యేటా రూ.20 వేలు స్కాలర్‌షిప్ వస్తుందని పేర్కొన్నారు. విద్యార్థినిని ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తల్లిదండ్రులు అభినందించారు.

నరనారాయణ స్వామికి జాన్సన్‌నాయక్ పూజలు



నరనారాయణ స్వామి ఆలయంలో జాన్సన్‌నాయక్

జన్నారం, ఫిబ్రవరి 12 :మండలంలోని కలమడుగు గ్రామంలో గల నరనారాయణ స్వామి ఆలయ 40వ వార్షికోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్, మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారిని శాలువలు కప్పి సన్మానించారు. కాగా, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో క్రీడాపోటీలను ఆయన ప్రారంభించారు. క్రీడల్లో పోటీతత్వం ఉండాలని, ఘర్షనకు తావివ్వవద్దని క్రీడాకారులకు సూచించారు. మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, మాజీ కోఆప్షన్ సభ్యుడు మున్వర్‌అలీఖాన్, జిల్లా అధికార ప్రతినిధి సిటిమల భరత్‌కుమార్, సంతోష్, ఆలయ కమిటీ అధ్యక్షుడు స్వదేశీ రావు, కైరం కిషన్‌గౌడ్ గ్రామస్తులు క్రీడాకారులు పాల్గొన్నారు

ఇంటర్నల్ మార్కుల పరిశీలన

దండేపల్లి, ఫిబ్రవరి 12 : నిరంతర సమగ్ర మూల్యాంకనంలో భాగంగా దండేపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను బుధవారం ఉపాధ్యాయులు సందర్శించారు. ఇంటర్నల్ మార్కుల జాబితాను పరిశీలించారు. విద్యార్థుల రికార్డులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు సుదర్శన్, శ్రీనివాస్, విద్యాలయ ప్రత్యేకాధికారి మంజుల ఉన్నారు.

సమస్య పరిష్కరించే వారికే మద్దతు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఫిబ్రవరి 12 : 317 జీవో బాధితుల సమస్య పరిష్కరించే వారికే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు తెలుపుతామని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పృథ్వీరాజ్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని గుండి పాఠశాలలో 317 జీవో బాధితుల సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ నియోజకవర్గ పరిధిలో 8వేల మంది బాధితులు ఉన్నారన్నారు. బాధితులు ఒకే తాటిపై ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేసే వారికి ఓటు వేయాలని సూచించారు. నాయకుడు సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జీతాలు చెల్లించకుంటే సమ్మె

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఫిబ్రవరి 12 : జిల్లాలోని డీఎంఈ జిల్లా ఏరియా దవాఖానల్లో పని చేస్తున్న శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని, లేకపోతే 17 నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొగే ఉపేందర్ స్పష్టం చేశారు. కార్మికులతో కలిసి బుధవారం జిల్లా దవాఖాన ఇన్‌చార్జి సూపరింటెండెంట్ సుభాష్‌కు వినతి పత్రం అందజేశారు. నాలుగు నెలలుగా జీతాలు రాక కార్మికులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. జనవరి 20న సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేసినా ఫలితం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది గుణవంతురావ్, మమత, మల్లేశ్, మురళి, హేమలత, జ్ఞానేశ్వర్, శ్రీశైలం, కిష్టయ్య, హైమద్, రాజయ్య ఉన్నారు.

కాలుష్యంపై అవగాహన సైకిల్ యాత్ర

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఫిబ్రవరి 12 : ప్రకృతిని కాలుష్యం నుంచి కాపాడేందుకు భద్రాచలం ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి జీ కృష్ణ ప్రయాగ్‌రాజ్‌కు సైకిల్‌పై ప్రచార యాత్ర ప్రారంభించారు. బుధవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకోగా, పలువురికి కరపత్రాలను అందజేశారు. ప్రకృతిని కాలుష్యం నుంచి కాపాడుకోవాలని దగ్గరి ప్రయాణాలకు సైకిల్, ఆర్టీసీ, ట్రైన్ వంటి వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రకృతి వనరులు కాలుష్యం కాకుండా తన వంతుగా సైకిల్‌పై ప్రచార యాత్ర నిర్వహిస్తూ ఇప్పటి వరకు భద్రాచలం నుంచి శబరికి 5 సార్లు, షిర్డీ, శ్రీశైలం, ద్వారకా, సోమనాథ్, కాశీ నుంచి కన్యాకుమారి వరకు ఇలా అనేక ఆలయాలకు సైకిల్‌పై వెళ్తూ అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

వ్యక్తిగత శుభ్రత పాటించాలి

వాంకిడి, ఫిబ్రవరి 12 : విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలని ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్ సూచించారు. మండలంలోని బంబార గిరిజన ఆశ్రమ పాఠశాలలో బుధవారం మలేరియా, డెంగ్యూ, కుష్ఠు వ్యాధులపై వైద్య శిబిరం ఏర్పాటు చేసి, విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. 25 మంది విద్యార్థుల రక్త నమూనాలు సేకరించారు. ఏఎన్ఎం సునంద, ఆశ కార్యకర్త సరోజ, పాఠశాల సిబ్బంది కైలాస్, దాదాజీ తదితరులున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

రెబ్బెన, ఫిబ్రవరి 12 : బెల్లంపల్లి ఏరియా వర్క్‌షాప్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, ఉపాధ్యక్షుడు బయ్య మొగిలి స్పష్టం చేశారు. ఏరియాలోని వర్క్‌షాప్‌లో బుధవారం పర్యటించి, కార్మికులను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం డీజీఎం(వర్క్‌షాప్) కృష్ణ మూర్తి దృష్టికి సమస్యలు తీసుకవెళ్లారు. పిట్ కార్యదర్శి అశోక్, వసీం, సేఫ్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఏడుగురు నిందితుల అరెస్ట్